Navigate markets with focussed insight.

Get daily sector trends, market movers, and sharp insights — *every day* with **The Compass** in Business Standard.

To book your copy, SMS **reachbs** to **57575** or email **order@bsmail.com**



Business Standard
Insight Out

# नैनीताल बैंक दि नैनीताल बैंक लि. NAINITAL BANK THE NAINITAL BANK LTD.

(Regd. Office: G.B. Pant Road, Nainital)

(HEAD OFFICE: SEVEN OAKS, MALLITAL, NAINITAL, PIN 263001, UTTARAKHAND) (PH. 05946-251550)

## REQUEST FOR TENDER

The Nainital Bank Ltd invites proposal for below services

1. Audit for Cyber Security Risk Posture of The Nainital Bank Limited in line with RBI/Cert-In Regulations.
2. Firewall Rule Review & Configuration/Hardening using Industry Standard Tool
3. Email DLP & Email Security
4. Solution for Managing Internet End Points in Branches/Admin Offices

**Details are available under Tender section on Bank's website: www.nainitalbank.co.in.**

Place : Nainital Date: 22.05.2025 CHIEF OPERATING OFFICER

# ANDHRA PRADESH POWER DEVELOPMENT COMPANY LIMITED

## E-PROCUREMENT NOTIFICATION

APPDCL invites Tenders for Supply of following materials for SDSTPS (3x800MW) through APGENCO e-procurement platform.

| | | |
|---|---|---|
| 1. | 610001964 | Supply of VEOLIA/SOLENIS/AQUATECH/NALCO make corrosion inhibitor for use in Sea Water Reverse Osmosis (SWRO) permeate water after remineralization |
| 2. | 610001977 | Supply of Anion and Cation Exchange Resin of DOW (DUPONT) make. |

For Further details, please visit: **www.apgenco.gov.in** OR **https://etender.apgenco.gov.in**

Ro.No. 4131PP/CL/ADVT/1/1/2021-22, Date- 21.05.2025 CHIEF GENERAL MANAGER/APPDCL

# TRUHOME FINANCE LIMITED

**(Formerly Known As Shriram Housing Finance Limited)**

**Registered Office:** Srinivasa Towers, 1st Floor, Door No. 5, Old No.11, 2nd Lane, Cenotaph Road, Alwarpet, Teynampet, Chennai - 600018, Tamil Nadu
**Corporate Off:** Level 3, Wockhardt Towers, East Wing, C-2, G Block, Bandra-Kurla Complex, Mumbai - 400 051, Toll Free : **1800-102-4345** , CIN: **U65929TN2010PLC078004**
Email : **contact@truhomefinance.in**, Website : **www.truhomefinance.in**

## PUBLIC NOTICE

**By virtue of this notice, all customers of Truhome Finance Limited (Formerly Known as Shriram Housing Finance Limited) are hereby informed on change of address of Guntur branch, A.P. w.e.f., 22nd August 2025**

| Branch Name | Existing Branch Address | New Branch Address |
|---|---|---|
| Guntur | Door no. No. 6-19-67, 1st Floor, Diamond Plaza, Arandal Peta Main Road, Guntur - 522 002 | No. 4-18-29, 3rd Floor, JNR Heights, Chandramoulinagar, Koritapadu Road, Guntur - 522007 |

For further details/queries, please contact us through the Toll Free No./send us an email/visit our branch at the address given above.

Place : Guntur
Date : 22-05-2025

Sd/- Authorised Officer- Truhome Finance Limited
(Earlier Known as Shriram Housing Finance Limited)

# Ramco Systems Limited

**Registered Office : 47, PSK Nagar, Rajapalayam - 626 108.**
**Corporate Office : 64, Sardar Patel Road, Taramani, Chennai - 600 113.**
CIN: L72300TN1997PLC037550 E-mail: investorrelations@ramco.com www.ramco.com

## Extract of Consolidated Financial Results for the Quarter & Year Ended March 31, 2025

| | Particulars | Quarter Ended | | | | | | Year Ended | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | March 31, 2025 | | December 31, 2024 | | March 31, 2024 | | March 31, 2025 | | March 31, 2024 | |
| | | Audited (Refer note) | | Unudited | | Audited (Refer note) | | Audited | | | |
| | | Rs. Mln. | USD Mln. | Rs. Mln. | USD Mln. | Rs. Mln. | USD Mln. | Rs. Mln. | USD Mln. | Rs. Mln. | USD Mln. |
| 1 | Total income from operations | 1,576.32 | 18.36 | 1,575.60 | 18.81 | 1,323.40 | 16.00 | 5,968.67 | 71.09 | 5,298.93 | 64.41 |
| 2 | Net profit / (loss) for the period (before tax, exceptional items) | 74.23 | 0.92 | (90.54) | (1.08) | (208.96) | (2.49) | (264.63) | (3.15) | (2,437.26) | (29.63) |
| 3 | Net profit / (loss) for the period before tax (after exceptional items) | 74.23 | 0.92 | (90.54) | (1.08) | (208.96) | (2.49) | (264.63) | (3.15) | (2,437.26) | (29.63) |
| 4 | Net profit / (loss) for the period after tax (after exceptional items) | 50.84 | 0.65 | (100.96) | (1.20) | (229.85) | (2.75) | (342.10) | (4.07) | (2,416.72) | (29.38) |
| 5 | Total comprehensive income for the period (comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)) | 27.70 | 0.31 | (16.12) | (0.22) | (184.35) | (2.31) | (374.38) | (5.48) | (2,361.65) | (29.44) |
| 6 | Equity share capital (face value of Rs.10 each) | 373.18 | 6.86 | 372.07 | 6.85 | 354.55 | 6.64 | 373.18 | 6.86 | 354.55 | 6.64 |
| 7 | Reserves (excluding revaluation reserve) as shown in the Balance Sheet | | | | | | | 2,784.61 | 30.14 | 2,759.14 | 30.88 |
| 8 | Earnings per share for the period (before and after extraordinary items) of Rs.10 each, in Rs. and USD: (Annualised only for yearly figures) | | | | | | | | | | |
| | Basic | 1.45 | 0.02 | (2.79) | (0.03) | (6.52) | (0.08) | (9.35) | (0.11) | (68.51) | (0.83) |
| | Diluted | 1.45 | 0.02 | (2.79) | (0.03) | (6.52) | (0.08) | (9.35) | (0.11) | (68.51) | (0.83) |

Notes:

1 The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the Company's website at www.ramco.com and BSE website www.bseindia.com and NSE website www.nseindia.com. The same can be accessed by scanning the QR code provided below.

2 The above Consolidated Financial Results of Ramco Systems Limited, India (the "Company"), its subsidiaries, (together referred to as "Group") and its Associate were reviewed by the Audit Committee and approved by the Board of Directors in its meeting held on May 21, 2025. The Consolidated Financial Results are prepared in accordance with the Indian Accounting Standards (Ind-AS) as prescribed under Section 133 of the Companies Act, 2013 read with the relevant rules issued thereunder. The Statutory Auditors have carried an audit of the Consolitdated Financial Results of the Group for the year ended March 31, 2025 and have issued an unmodified report.

3 Key numbers of Standalone Financial Results of the Company for the Quarter & Year ended March 31, 2025 are as below:

**Rs. Mln.**

| Particulars | Quarter Ended | | | Year Ended | |
|---|---|---|---|---|---|
| | March 31, 2025 | December 31, 2024 | March 31, 2024 | March 31, 2025 | March 31, 2024 |
| | Audited (Refer note) | Unaudited | Audited (Refer note) | Audited | |
| Total income from operations | 851.13 | 949.41 | 830.65 | 3,282.73 | 2,756.67 |
| Profit / (loss) before tax | 71.08 | 104.76 | (24.00) | (105.77) | (1,196.42) |
| Net profit / (loss) after tax | 67.67 | 99.41 | (20.75) | (100.74) | (1,131.70) |
| Total comprehensive income for the period (comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)) | 65.41 | 92.67 | (26.43) | (112.96) | (1,143.71) |

4 Figures for the previous period(s) have been regrouped / restated wherever necessary to make them comparable with the figures for the current period(s). Figures for the quarter ended March 31, 2025 and 2024 are the balancing figures between audited figures in respective full financial years and published year to date figures up to the third quarter of the respective financial years.

By Order of the Board
**For Ramco Systems Limited**

Place: Chennai
Date: May 21, 2025

**P R Venketrama Raja**
Chairman

# NIDO HOME FINANCE LIMITED

**(formerly known as Edelweiss Housing Finance Limited) Regd Office: 5th Floor, Tower 3, Wing B, Kohinoor City Mall, Kohinoor City, Kirol Road, Kurla (W), Mumbai – 400070. Branch Office Address: - 4th Floor, Janaki Avenue, No1-11-220/15, Brindavan Colony, Plot no 2, Begumpet, Hyderabad-500016**

## E-AUCTION – STATUTORY 30 DAYS SALE NOTICE

Sale by E-Auction under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and The Security Interest (Enforcement) Rules, 2002.

Notice is hereby given to public in general and in particular to borrower and guarantor that below mentioned property will be sold on **"As is where is", "As is what is" and "Whatever there is"** for the recovery of amount as mentioned in appended table till the recovery of loan dues. The said property is mortgaged to **Nido Home Finance Limited (formerly known as Edelweiss Housing Finance Limited)** for the loan availed by Borrower(s), Co borrower(s) and Guarantor(s). The secured creditor is having Physical possession of the below mentioned Secured Asset.

| Sl. No. | Name of Borrower(s)/Co Borrower(s)/ Guarantor(s) | Amount of Recovery | Reserve Price and EMD | Date & Time of the Auction |
|---|---|---|---|---|
| 1. | **RAMESH VADLANI (BORROWER) Bhimana Rama Devi (CO-BORROWER)** | **Rs.29,85,390.44/-** (Rupees Twenty-Nine Lakhs Eighty-Five Thousand Three Hundred Ninety and Forty- Four Paisa Only) **as on 07.05.2025 + Further Interest thereon+ Legal Expenses for Lan no. LVIJSTH0000096065** | **Rs.29,85,500** (Rupees Twenty-Nine Lakhs Eighty-Five Thousand Five Hundred Only) **Earnest Money Deposit Rs. 2,98,550/-** (Rupees Two Lakhs Ninety-Eight Thousand Five Hundred Fifty Only) | **28/06/2025 Between 11.am to 12 Noon (With 5 Minutes Unlimited Auto Extensions)** |


**Date & Time of the Inspection: 10-06-2025 between 11.00 am to 3.00 pm** | **Physical Possession Date: 28.01.2025.**

**Description of the secured Asset: SCHEDULE -A**:- 15sqyards Or 12.54 Mts Of Undivided Share Out Of 432.77 Sq Yards Or 361.85 Sq Mts Of Property In R S No 35/6d Of Prasadampadu Village And Grama Panchayath, Vijayawada 521108 **Bounded As: North:** Property Of K Ram Mohan Rao Sold To Others 72.2 Ft **South:** Property Of A Srinivasa Reddy 73.9 Ft **East:** 18.0 Feet Wide Bazar 53.1 Ft **West:** Property Of A Srinivasa Reddy 53.9ft. **SCHEDULE -B:-** All The Part And Parcel Bearing Flat No Sf 2, 1st Floor, Measures A Plinth Area Of 525.0 Sft Along With 130 Sft Common Area And 20 Sft, Sri Sai Deepika Grand, R S No 35/6d, Hanuman Nagar Prasadampadu, Grama Panchayath, Vijayawada 521108 **Bounded As: North:** Common Corridor **South:** Open To Sky **East:** Corridor **West:** Flat No F3.

**Note:- 1)** The auction sale will be conducted online through the website https://sarfaesi.auctiontiger.net and Only those bidders holding valid Email, ID PROOF & PHOTO PROOF, PAN CARD and have duly remitted payment of EMD through DEMAND DRAFT/ NEFT/RTGS shall be eligible to participate in this **"online e-Auction".**
**2)** The intending bidders have to submit their EMD by way of remittance by DEMAND DRAFT / RTGS/NEFT to: **Beneficiary Name: Nido Home Finance Limited Bank:, STATE BANK OF INDIA, Account No.65226845199, SARFAESI- Auction, EDELWEISS HOUSING FINANCE LIMITED, IFSC code: SBIN0001593.**
**3) Last date for submission of online application BID form along with EMD is 27-06-2025.**
**4)** For detailed terms and condition of the sale, please visit the website **https://sarfaesi.auctiontiger.net or Please contact Mr. Maulik Shrimali Ph. +91- 6351896643/9173528727, Help Line e-mail ID: Support@auctiontiger.net.**

**Mobile No. 7207645328/8885161710/8885462308**
**Date: 22.05.2025**

**Sd/- Authorized Officer**
**Nido Home Finance Limited**
**(formerly known as Edelweiss Housing Finance Limited)**



When industry giants speak, everyone listens.

In-depth **Q&As** with market mavens — *every Monday* in Business Standard.

To book your copy, SMS **reachbs** to **57575** or email **order@bsmail.com**

Business Standard
Insight Out

businessstandard bsindia business-standard.com

# SUNDROP BRANDS LIMITED

**(Formerly known as Agro Tech Foods Limited)**
**CIN: L15142TG1986PLC006957**
Regd. Office : 31, Sarojini Devi Road, Secunderabad – 500 003, Telangana, India.
Tel : 91-40-6665 0240, Fax : 91-40-2780 0947
Web : www.sundropbrands.com

## Sub: Notice regarding Transfer of equity shares to Investor Education and Protection Fund (IEPF)

Notice is hereby given that pursuant to the provisions of Section 124 (6) of the Companies Act, 2013 ('the Act') read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("said Rules"), as amended from time to time, **the Final dividend declared for the financial year 2017-18,** which remained unclaimed for a period of seven years will be credited to Investor Education and Protection Fund ('IEPF') on or before 31st August 2025. The corresponding shares on which dividend has not been paid or claimed for seven consecutive years will also be transferred by the Company to the Demat account of IEPF Authority.

The Company has sent communication to all the concerned shareholders on 16th May, 2025 whose shares are liable to be transferred to IEPF as per the aforesaid Rules, requesting them to encash the unclaimed dividend on or before 16th August, 2025 by sending a letter under their signature to KFin Technologies Limited ('KFintech'), Unit : Sundrop Brands Limited (formerly known as Agro Tech Foods Limited), Selenium Tower B, Plot Nos. 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Serilingampally Mandal, Hyderabad – 500032, e-mail einward.ris@kfintech.com Tel:91-40-6716 1606. The full details of the concerned shareholders have been uploaded on the Company's website at the weblink https://www.sundropbrands.com/unclaimed-dividend-unclaimed-shares.aspx whose shares are liable to be transferred to IEPF Authority as per the aforesaid Rules.

Please note the following:

a) In case you hold shares in physical form; Duplicate Share Certificate(s) will be issued and transferred to IEPF. The original Share Certificate(s) which stand registered in your name(s) and held by you, will stand automatically cancelled.

b) In case you hold shares in electronic form; your demat account will be debited for the shares liable for transfer to the IEPF.

The Concerned Shareholders are requested to claim their unclaimed/unpaid dividend amounts on or before 16th August, 2025. In the event valid claim is not received on or before 16th August, 2025, the Company will proceed to transfer the liable Equity shares to the IEPF Authority without any further notice. Please note that once these shares are transferred to IEPF by the Company, the concerned shareholders can claim the shares and dividend only from the IEPF Authority by making an application in the prescribed Form IEPF-5 online and sending the physical copy of the same, duly signed as per the specimen signatures recorded with the Company, along with requisite documents enumerated in Form IEPF -5, to the Nodal Officer of the Company. Please also note that no claim shall lie against the Company in respect of shares / unclaimed dividend transferred to IEPF pursuant to the said Rules.

For any queries on the above matter, Shareholders are requested to contact the Company's Registrar and Share Transfer Agents, Mr. Shanker Reddy, KFin Technologies Limited, Unit : Sundrop Brands Limited (formerly known as Agro Tech Foods Limited), Selenium Tower B, Plot Nos. 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Serilingampally Mandal, Hyderabad – 500032, e-mail einward.ris@kfintech.com Tel:91-40-6716 1606.

For Sundrop Brands Limited
(Formerly known as Agro Tech Foods Limited)
Sd/-
Jyoti Chawla
Company Secretary & Compliance Officer

Place : Secunderabad
Date : 21st May, 2025

ABHEY OSWAL GROUP

# Oswal Agro Mills Limited

CIN: L15319PB1979PLC012267
**Corporate Office :** 7th Floor, Antriksh Bhawan, 22, Kasturba Gandhi Marg, New Delhi-110001;

## Extract of the Audited Standalone Financial Results for the Quarter and Year ended 31st March, 2025

**(Amount in ₹ Lakh)**

| Particulars | Standalone | | | | |
|---|---|---|---|---|---|
| | Quarter Ended | | | Year Ended | |
| | 31.03.2025 (Audited) | 31.12.2024 (Unaudited) | 31.03.2024 (Audited) | 31.03.2025 (Audited) | 31.03.2024 (Audited) |
| Total Income from Operations | 9,848.93 | 6,246.27 | 61.50 | 16,176.69 | 186.73 |
| Net Profit/(Loss) for the period/year before exceptional item and tax | 8,478.32 | 5,814.88 | 180.18 | 14,557.37 | 393.36 |
| Net Profit/(Loss) for the period/year after exceptional item (before tax) | 8,478.32 | 5,814.88 | 177.65 | 14,557.37 | 390.83 |
| Net Profit/(Loss) for the period/year after tax | 6,334.53 | 4,351.54 | (33.82) | 10,882.44 | 175.36 |
| Total Comprehensive income for the period/year [comprising profit/(loss) for the period/year (after tax) and Other comprehensive income (after tax)] | 6,289.77 | 4,353.40 | (26.48) | 10,818.21 | 182.81 |
| Paid up Equity Share Capital ( Face Value of ₹10/- each) | 13,423.48 | 13,423.48 | 13,423.48 | 13,423.48 | 13,423.48 |
| Other equity (excluding revaluation reserves) as shown in the Audited Balance Sheet | - | - | - | 58,060.46 | 47,242.26 |
| Basic and Diluted Earnings per share (Face Value of ₹10/- each) | 4.72 | 3.24 | (0.03) | 8.11 | 0.13 |

**Note:-** The above is an extract of the detailed format of the Quarterly and Year ended Standalone Audited Financial results filed with the stock exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements), Regulations, 2015. The full format of the Financial results are available on the stock exchange website **www.bseindia.com** and **www.nseindia.com** and also on the Company's website **www.oswalagromills.com.** Figures for the quarters ended 31st March 2025 and 31st March 2024 are the balancing figures between audited figures for the full financial year and the reviewed year to date figures upto the third quarter of the respective financial years

**Date : 21.05.2025**
**Place:- New Delhi**

**Scan QR Code for the complete financial result**

**For Oswal Agro Mills Limited**
**sd/-**
**Narinder Kumar**
**CEO and Whole Time Director**
**DIN: 01936066**

## Extract of the Audited Consolidated Financial Results for the Quarter and Year ended 31st March, 2025

**(Amount in ₹ Lakh)**

| Particulars | Consolidated | | | | |
|---|---|---|---|---|---|
| | Quarter Ended | | | Year Ended | |
| | 31.03.2025 (Audited) | 31.12.2024 (Unaudited) | 31.03.2024 (Audited) | 31.03.2025 (Audited) | 31.03.2024 (Audited) |
| Total Income from Operations | 9,848.93 | 6,246.27 | 61.50 | 16,176.69 | 186.73 |
| Net Profit/(Loss) for the period/year before exceptional item and tax | 8,478.32 | 5,814.88 | 180.18 | 14,557.37 | 393.36 |
| Net Profit/(Loss) for the period/year after exceptional item (before tax) | 8,478.32 | 5,814.88 | 177.65 | 14,557.37 | 390.83 |
| Profit/(Loss) for the period/Year after tax but before share of net profit of investments accounted for using equity method | 6,334.53 | 4,351.54 | (33.82) | 10,882.44 | 175.36 |
| Net Profit/(Loss) for the period/year after tax | 6,311.98 | 4,388.23 | 114.20 | 11,283.61 | 457.34 |
| Total Comprehensive income for the period/year [comprising profit/(loss) for the period/year (after tax) and Other comprehensive income (after tax)] | 6,331.13 | 4,396.83 | 132.32 | 11,314.75 | 475.60 |
| Paid up Equity Share Capital ( Face Value of ₹10/- each) | 13,423.48 | 13,423.48 | 13,423.48 | 13,423.48 | 13,423.48 |
| Other equity (excluding revaluation reserves) as shown in the Audited Balance Sheet | - | - | - | 81,658.39 | 70,343.64 |
| Basic and Diluted Earnings per share (Face Value of ₹10/- each) | 4.70 | 3.27 | 0.09 | 8.41 | 0.34 |

**Note:-**The above is an extract of the detailed format of the Quarterly and Year Ended Consolidated Audited Financial results filed with the stock exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements), Regulations, 2015. The full format of the Financial results are available on the stock exchange website **www.bseindia.com** and **www.nseindia.com** and also on the Company's website **www.oswalagromills.com.** Figures for the quarters ended 31st March 2025 and 31st March 2024 are the balancing figures between audited figures for the full financial year and the reviewed year to date figures upto the third quarter of the respective financial years

**Date:- 21.05.2025**
**Place:- New Delhi**

**For Oswal Agro Mills Limited**
**sd/-**
**Narinder Kumar**
**CEO and Whole Time Director**
**DIN: 01936066**

Regd. Office: Near Jain Colony, Vijay Inder Nagar, Daba Road, Ludhiana - 141 003 (Punjab) | Contact : 0161- 2544313 ; website: www.oswalagromills.com; Email ID: oswal@oswalagromills.com



## ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలి

**మంత్రి దామోదర రాజనర్సింహ**

హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : భారీ వర్షాల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతాధికారులకు సూచించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను ఆస్పత్రుల్లో బర్త్ వెయిటింగ్ రూంలకు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్సులు, 102 వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్లను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అకాల వర్షాలు, ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం తలెత్తే ప్రమాదం ఉన్నందున ఆస్పత్రుల్లో జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**రాజీవ్ గాంధీకి నివాళి**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆధునిక భారతదేశ రూపకల్పనకు రాజీవ్ గాంధీ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

# ఎట్టకేలకు దిగొచ్చిన అధికారులు

**ఎస్సీ గురుకులం మినహా అన్ని సొసైటీల విద్యార్థులకు ప్రోత్సాహకాలు**

**తల్లిదండ్రులు, విద్యార్థుల నుంచి విమర్శలు**

**28వ తేదీన ప్రతిభా పురస్కారాల అందజేతకు కసరత్తు**

**ల్యాప్ టాప్‌లు, చెక్కుల పంపిణీకి రంగం సిద్ధం**



ఎస్సీ గురుకులాల విద్యార్థినులు

హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ర్యాంకులు సాధించిన ఎస్సీ గురుకుల విద్యార్థులను ప్రభుత్వం పరంగా కనీసం ప్రోత్సహించే వారు కరువయ్యారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్న వేళ.. సాంఘిక సంక్షేమ గురుకుల అధికారులు ఎట్టకేలకు దిగొచ్చారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించేందుకు వేగంగా పనులు చక్కదిద్దుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా ఆహ్వానించి ఈ నెల 28న కొమురం భీం భవన్‌లో వేడుకలను నిర్వహించాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రభుత్వపరంగా సత్కరించి ప్రోత్సాహకాలు అందించారు. ఎస్టీ గురుకుల విద్యార్థులు మంత్రి సీతక్క చొరవతో బుధవారం రెండోసారి సత్కారాలు అందుకున్నారు. మరోవైపు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో బీసీ గురుకులాల విద్యార్థులు, ప్రభుత్వ (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు) సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో మైనార్టీ గురుకులాల విద్యార్థులు ప్రోత్సాహకాలను అందుకున్నారు. కానీ, ఎస్సీ గురుకుల విద్యార్థులకు ఒక్కసారి కూడా ప్రోత్సాహకాలు అందలేదు. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమై ఈ నెల 28వ తేదీన విద్యార్థులకు సత్కారాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐఐటీ, నీట్, ట్రిపుల్ ఐటీ, మెడికల్, జీప్ మార్‌లో అద్భుత ఫలితాలు సాధించిన 125 మంది విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు, టెన్త్‌లో టాప్ 10 మంది, ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన 19 మంది, జాతీయ స్థాయి స్పోర్ట్స్‌లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన 39 మంది, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన 162 మంది, సీఎం ఫుట్ బాల్ కప్ విన్నర్స్ 12 మందికి వీరితోపాటు ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన 14 మంది ప్రిన్సిపాళ్లు.. ఇలా మొత్తం 381 మందికి ప్రోత్సాహకాలు, నగదు అందజేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎలాగైనా జరిపేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఎస్సీ గురుకుల సొసైటీలోని 235 పాఠశాలల్లో 202425 విద్యా సంవత్సరానికిగానూ 17,712 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 17,307 మంది ఉత్తీర్ణులయ్యారు. 97.71 శాతంగా ఉత్తీర్ణత నమోదైంది. 118 గురుకులాలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. 88 గురుకులాల్లో 99 నుంచి 85 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**ఎస్సీ గురుకులాలపై ఎందుకీ నిర్లక్ష్యం..**

మిగతా సొసైటీ విద్యార్థులకన్నా ఎస్సీ గురుకులాల్లో మెరుగైన వసతి సౌకర్యాలు, బోధన అద్భుతంగా ఉండటంతోపాటు సెక్రటరీ డాక్టర్ అలగు వర్షిణి సైతం పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు సంబంధించి ఏ ప్రాజెక్టు వచ్చినా మొదట తమ గురుకులాలకే వచ్చేలా ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. రాష్ట్రంలో 19 మంది ఎస్సీ ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలున్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నత స్థానాల్లో ఉన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీ కన్వీనర్‌గా మల్లు రవి కీలక స్థానంలో ఉన్నారు. సభలు, సమావేశాల్లో దళిత సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఊదరగొట్టే నాయకులు విద్యార్థులను ప్రోత్సహించే విషయంలో మాత్రం ఎందుకు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారో తెలియడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ఒక సారి వాయిదా వేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ గురుకుల సొసైటీలో సమర్థత కలిగిన అధికారులు ఉన్నా.. వారి సేవలను ప్రభుత్వ యంత్రాంగం సరైన రీతిలో వాడుకోవడం లేదనే అపవాదు కూడా ఉన్నది. ఈ క్రమంలో 28న మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై విద్యార్థులను ప్రోత్సహిస్తారా లేదా ఎప్పటిలాగానే వాయిదా వేస్తారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

## ట్యాఫిడెక్-అమృత్ 2.0కు ఊతం

హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : రాష్ట్రంలో నీటి వనరుల సమర్థవంతమైన నిర్వహణ, పునరుద్ధరణ దిశగా ప్రభుత్వం ముందడుగేసింది. ట్యాఫిడెక్అమృత్ 2.0 పథకం కింద జేహెచ్ఏ టూల్‌కిట్ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయిలో 'నీటి వనరుల పునరుద్ధరణ సెల్ ( డబ్ల్యూఆర్ఆర్‌సీ)ను ఏర్పాటు చేస్తూ పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో జారీ చేసిన జీవోను పాక్షికంగా సవరిస్తూ, సీడీఎంఏ సూచనల మేరకు ఈ కొత్త సెల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చైర్మన్‌గా పురపాలక పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్, సభ్యులుగా ప్రభుత్వ ఉప కార్యదర్శి (పట్టణ స్థానిక సంస్థలు అండ్ సీఎస్ఎస్), హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీ, నీటిపారుదల/వ్యవసాయ శాఖ ప్రతినిధి, విద్యుత్ శాఖ ప్రతినిధి, ఇంజినీర్ ఇన్ చీఫ్ (పీహెచ్), పరిశ్రమల శాఖ ప్రతినిధి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధి, సభ్యుడు, కన్వీనర్‌గా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ట్యాఫిడెక్ ఈడీ ఉండనున్నట్లు తెలిపింది. అదేవిధంగా ఈ సెల్ ఏర్పాటు ద్వారా నీటి వనరుల పునరుద్ధరణ, పునర్వినియోగం, సుస్థిర నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ట్యాఫిడెక్ వైస్ చైర్మన్ అండ్ ఎండీ ఈ విషయంలో అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సెల్ ఏర్పాటుతో అమృత్ 2.0 కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

**Niwas Housing Finance Private Limited**
(Formaly known as Indostar Home Finance Private Limited)
Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 Tel : +91 22 65202222
Email: connect@niwashfc.com; Website: www.niwashfc.com
NIWAS HOUSING FINANCE

**ప్రకటన**

మాస్టర్ డైరెక్షన్ - నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వు బ్యాంక్) డైరెక్షన్స్, 2021 యొక్క పేరా 93 అనుసరించి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **2వ అంతస్తు, ఇం.నెం. 7-1-621/479 సగ భాగం, ఎస్ఎస్‌కెఎస్ భారతి కృష్ణ, పోలీస్ స్టేషన్ రోడ్డు, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038** వద్ద గల శాఖా కార్యాలయంలోనికి మార్చబడినది మరియు కార్యకలాపాలు అక్కడ కొనసాగుబడనున్నందున **25 ఆగస్టు, 2025**న వ్యాపార వేళలు ముగియు సమయం నుండి వర్తించు విధంగా **కార్యాలయ నెం. 1107, లెవెల్ 11, 10వ అంతస్తు, వాసవీస్ ఎంపిఎం గ్రాండ్, యల్లారెడ్డిగూడ, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500038** వద్ద గల కంపెనీ యొక్క శాఖా కార్యాలయం మూసివేయబడుతుంది. ఒకవేళ ఏదేని సహాయం అవసరమైన యెడల పైన తెల్పిన విధంగా సమీపంలో శాఖా కార్యాలయమును మీరు సంప్రదించవచ్చును లేదా connect@niwashfc.com నకు ఇ-మెయిల్ పంపవచ్చును.
ఈ నోటీసును కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.niwashfc.com) పైన కూడా పొందవచ్చును.

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
(ఇంతకుముందు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువబడేది)
సం/-
నిధి సాదాని
కంపెనీ సెక్రటరీ
తేది: 20-05-2025

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**నమూనా 10-01**
**బహిరంగ ప్రకటన**
PUB/0589

ఈ దిగువ తెల్పిన సెక్షన్ క్రింద పూర్తి చేయబడిన సెక్షన్‌పై గల రైల్వే లైన్లు మరియు ఆవరణములు వినియోగించు వారందరికి ఈ దిగువ విధంగా తెలియజేయడమైనది.

సెక్షన్: **సికింద్రాబాద్ డివిజన్**: మనోహరాబాద్ - కొత్తపల్లి స్టేషన్‌ల మధ్య కొత్త బిజి లైన్ నిర్మాణం. సికింద్రాబాద్ డివిజన్‌లో మనోహరాబాద్ - కొత్తపల్లి స్టేషన్ల మధ్యన ప్రతిపాదిత కొత్త బిజి లైన్‌కు సంబంధించి కొత్తపల్లి జెఎన్ స్టేషన్ వద్ద ఒహెచ్ఇ యొక్క ప్రతిపాదిత బిజి యార్డు యొక్క మాడిఫికేషన్.

మనోహరాబాద్-కొత్తపల్లి స్టేషన్ యొక్క ఎంఒబి ఎండ్ వైపు ఒహెచ్ఇ **లొకేషన్ నెం. 42/03 (కి.మీ. / సిహెచ్: 42/118.30ఎం) నుంచి 44/కెపిహెచ్ఐ/1095 (కి.మీ./సిహెచ్: 44/1010.50ఎం)** నుండి కొత్తపల్లి (కెపిహెచ్ఐ) యొక్క విద్యుద్దీకరణతో కొత్త బిజి లైన్ నుండి దక్షిణ మధ్య రైల్వే యొక్క ప్రయాణీకుల పబ్లిక్ క్యారేజ్ మరియు రవాణా సర్వీసుల యొక్క కార్యకలాపాల కొరకు **10.06.2025**న మరియు ఆతరువాత 25000 ఓల్ట్, 50హెచ్‌జడ్., ఎసి ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లు విద్యుత్ ప్రసరణతో ఉంటాయని గమనించవలెను. ఆరోజు నుండి ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్లు అన్ని సమయాలలో విద్యుత్ ప్రసరించుపడుతున్నట్లుగా భావించబడుతుంది మరియు ఎటువంటి అధికారిక వ్యక్తులు దాని సమీపించరాదు లేదా సదరు ఓవర్‌హెడ్ లైన్ల యొక్క సమీపంలో పనిచేయరాదు.

**నమూనా 10-02**
**(ఎసిటిఎం పేరా 21020, వాల్యూమ్ II, పార్ట్ I: కరెక్షన్ స్లిప్ నెం.32, తేది 09.10.2020)**
**ఎసి 25కెవి ట్రాక్షన్ యొక్క ప్రారంభం**
**రోడ్డు వినియోగదారులకు హెచ్చరిక**

ఈ దిగువ తెల్పిన సెక్షన్‌పై 25కెవి ఎసి ఎలక్ట్రిక్ ట్రాక్షన్ యొక్క ప్రారంభంతో సంబంధించి ప్రజల యొక్క సమాచారం కొరకు తెలియజేయడమైనది.

సెక్షన్: **సికింద్రాబాద్ డివిజన్**: మనోహరాబాద్ - కొత్తపల్లి స్టేషన్‌ల మధ్య కొత్త బిజి లైన్ నిర్మాణం. సికింద్రాబాద్ డివిజన్‌లో మనోహరాబాద్ - కొత్తపల్లి స్టేషన్ల మధ్యన ప్రతిపాదిత కొత్త బిజి లైన్‌కు సంబంధించి కొత్తపల్లి జెఎన్ స్టేషన్ వద్ద ఒహెచ్ఇ యొక్క ప్రతిపాదిత బిజి యార్డు యొక్క మాడిఫికేషన్.

మనోహరాబాద్-కొత్తపల్లి స్టేషన్ యొక్క ఎంఒబి ఎండ్ వైపు ఒహెచ్ఇ **లొకేషన్ నెం. 42/03 (కి.మీ. / సిహెచ్: 42/118.30ఎం) నుంచి 44/కెపిహెచ్ఐ/1095 (కి.మీ./సిహెచ్: 44/1010.50ఎం)** నుండి కొత్తపల్లి (కెపిహెచ్ఐ) యొక్క విద్యుద్దీకరణతో కొత్త బిజి లైన్ నుండి దక్షిణ మధ్య రైల్వే యొక్క ప్రయాణీకుల పబ్లిక్ క్యారేజ్ మరియు రవాణా సర్వీసుల యొక్క కార్యకలాపాల కొరకు విద్యుత్ ప్రవహిస్తున్న ట్రాక్షన్ వైర్ యొక్క కాంటాక్ట్ లేదా ప్రమాదకరమైన సమీపంలోకి వచ్చుట నుండి అధిక ఎత్తు గల లోడ్‌లను నివారించు ఉద్దేశ్యంతో రోడ్డు లెవెల్‌పైన 4.78 మీ. స్పష్టమైన గరిష్ట ఎత్తుతో అన్ని లెవెల్ క్రాసింగ్ల వద్ద హైట్ గేజ్‌లను నెలకొల్పబడినది.

లోడింగ్ వాహనముల నిమిత్తం పైన తెల్పిన నిర్దేశిత ఎత్తును గమనించవలసినది మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ హైట్ గేజ్‌లను అధిగమించకుండా రోడ్డు వాహనాలలో లోడ్‌లను తీసుకెళ్లవలసినదిగా ప్రజలను హెచ్చరించడమైనది.

అధిక ఎత్తు యొక్క లోడ్‌తో ప్రమాదాలు దిగువ విధంగా ఉంటాయి:-

1) హైట్ గేజ్‌నకు ప్రమాదం మరియు తత్ఫలితంగా రోడ్డు అదేవిధంగా రైల్వే లైన్‌నకు అవరోధం ఏర్పడుతుంది.
2) తీసుకెళ్లుతున్న మెటీరియల్స్ లేదా పరికరాలతో లేదా వాహనానికి ప్రమాదం.
3) కండక్టర్లకు ప్రమాదకర సమీపంలోకి వెళ్లడం లేదా వాటిని తాకడం కారణంగా అగ్నిప్రమాదం మరియు జీవితానికి ప్రమాదం.

A0727 డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్మాణం, సికింద్రాబాద్

# స్థానిక ఎన్నికల్లో బలంగా పనిచేయాలి

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ ఎలా ప్రచారం చేశారో అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా పనిచేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. బుధవారం అక్కన్నపేట, హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ సహకరించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని బ్లాక్, మండల, పట్టణ, గ్రామ శాఖ అధ్యక్ష స్థానాలకు సంబంధించి పీసీసీ పరిశీలకుల ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించామన్నారు. అక్కన్నపేటJI మండల పరిషత్ కార్యాలయం వచ్చిందని.., కస్తూర్బా పాఠశాల భూ పంచాNRతీ పరిష్కారమైందన్నారు. హుస్నాబాద్ నుంచి వయా అక్కన్నపేట మీదుగా జనగామ హైవేకు నాలుగు లేన్ల రోడ్డు వేయాలని గడ్కరీకి లేఖ రాస్తే స్పందించినట్లు చెప్పారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీని హుస్నాబాద్‌కు తీసుకొచ్చామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 1,240 ఇండ్లను మంజూరు చేస్తే.. 443 మంది లబ్ధిదారులకు మాత్రమే ఇచ్చారన్నారు. ఇందులో ముల్కనూరు గ్రామానికి సంబంధించిన 240 ఇళ్లు ఉండగా, తాము మొదటి దశలోనే 3,500 ఇళ్లను ఇస్తున్నామన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో మెలిగి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని సూచించారు. మూడు నెలలకోసారి పార్టీ సంస్థాగత, మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకుందామని వివరించారు. మండల, బ్లాక్, గ్రామ అధ్యక్షులను నియమించడంతోపాటు అనుబంధ, మహిళా సంఘాల కార్యవర్గం ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల తర్వాత వేరే పార్టీ వాళ్లను చేర్చుకోలేదని, ఎవరైనా పనికివస్తారనుకుంటే జాయిన్ చేసుకుంటామని స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. సిద్దిపేట జిల్లాలోనే 45 వేల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కార్డులు అందజేస్తామన్నారు. వార్డుల్లో పని చేస్తామనుకునే నాయకులు పవన్ మల్లాదికి దరఖాస్తులు అందజేయాలన్నారు. 20 డివిజన్లలో ఎవరు అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా ఉండాలో మీరే నిర్ణయించి పేర్లు ఇవ్వాలన్నారు. మహాసముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్‌తోపాటు హుస్నాబాద్ నుంచి రామవరం డబుల్ రోడ్డు వస్తుందన్నారు. హుస్నాబాద్‌లో 150 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు స్థల పరిశీలన చేశామన్నారు. గౌరవెల్లి కాల్వల తవ్వకానికి భూ సేకరణ వేగవంతంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

వరంగల్, మే 21 ( తెలుగుప్రభ) : ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ నక్కలపల్లి రోడ్డు లోని పద్మావతి ఇండస్ట్రీ, మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్‌లలో వరంగల్ కలెక్టర్ డా. సత్య శారద బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్ల నుంచి వచ్చిన ధాన్యాన్ని లారీ ట్రాన్స్‌పోర్ట్‌ల ద్వారా త్వరగా దిగుమతి చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా, టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎండబెట్టి తడి ఆరిన ధాన్యాన్ని మిల్లులకు చేర్చేందుకు ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఓ నీరజ, డీఎం సివిల్ సప్లై అధికారి సంధ్యారాణి మిల్లర్ యజమాన్యం సంబంధిత పిపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# కేశవరావును కాల్చి చంపడం దారుణం

హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావుతోపాటు 27 మందిని కేంద్ర బలగాలు కాల్చి చంపడాన్ని ఖండిస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. మావోయిస్టులు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకుందామని, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామని కేంద్రానికి లేఖలు రాసినా స్పందించలేదన్నారు.

మూర్ఖంగా నక్సలైట్లు, గిరిజనులను కాల్చి చంపుతూ నరహంతక చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. ఖనిజ సంపదను కార్పొరేట్లకు దారాదత్తం చేసేందుకు అడ్డుగా ఉన్నందుకే ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడుతుం దన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించాలని కోరారు.

## నారాయణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**


హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : అందాల భామల వెనుక అధికారులు, మంత్రులు సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారన్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఖండించారు. ఆ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు బుధవారం వీడియో విడుదల చేశారు. మంత్రులు ఎవరి శాఖలో వాళ్లు చాలా బిజీగా ఉన్నారని, శాఖాపరమైన సంబంధాలు ఉన్న మంత్రులు, అధికారులు ఈవెంట్‌లో తప్పక పాల్గొనాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. మంత్రులు, అధికారులపై చేసిన వ్యాఖ్యలు బీజేపీ, బీఆర్ఎస్ ఇచ్చే స్టేట్‌మెంట్లకు ఊతమిచ్చేలా ఉన్నాయన్నారు. మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా చాటుతున్నారనే విషయాన్ని అన్ని పార్టీలు గమనించాలని దయాకర్ సూచించారు.

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు

హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : రాష్ట్రంలోని ప్రఖ్యాత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును 'సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం'గా మారుస్తూ బుధవారం అధికారికంగా గెజిట్ విడుదల చేశారు. ఇక నుంచి విశ్వవిద్యాలయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ఉత్తరప్రత్యుత్తరాలు, అధికారిక వ్యవహారాలు కొత్త పేరుతోనే జరుగుతాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో విశ్వవిద్యాలయం చట్టంలోని సవరణలు కూడా అమల్లోకి వచ్చినట్లైంది. ప్రముఖ సాహితీవేత్త, చరిత్రకారుడు సురవరం ప్రతాపరెడ్డి సేవలను స్మరించుకుంటూ ప్రభుత్వం యూనివర్సిటీ పేరును మార్పు చేసింది.

# భక్తజన సందడి

**సరస్వతీ నదిలో పుష్కర స్నానం**






వరంగల్ ప్రతినిధి, మే 21 (తెలుగుప్రభ) : సరస్వతీ పుష్కరాల సందర్భంగా బుధవారం భక్తులు పుష్కర స్నానాలకు భారీగా తరలివచ్చారు. దీంతో ఘాట్‌ల వద్ద జన సందోహం నెలకొంది. భక్తులు పుష్కర స్నానం ఆచరించి, కాళేశ్వర ముక్తేశ్వరుడిని దర్శించుకున్నారు. భక్తులు సరస్వతీ నదిని పూజిస్తూ శివ నామస్మరణ చేస్తున్నారు. హర హర మహాదేవ అంటూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.సరస్వతి పుష్కరాల్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం కాశీ నుంచి వచ్చిన పూజారులు సరస్వతీ నవరత్న మాలా హారతి ఇస్తున్నారు. పుష్కరాలకు విచ్చేసిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝాకు కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సరస్వతి మాత చిత్రపటాన్ని అందజేశారు. కలెక్టర్ రాహుల్ శర్మ తన కుటుంబసభ్యులతో కలిసి గోదావరిలో పుష్కర స్నానం ఆచరించారు. ఈ నెల 15న ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు 26 వరకు జరగనున్నాయి. రాబోయే ఐదు రోజుల్లో భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తుల కోసం ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. కాళేశ్వరం పుష్కరాలకు వచ్చే భక్తులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి సత్తయ్య కోరారు.







## థియేటర్లు తెరవండి

**ఎగ్జిబిటర్లకు నిర్మాతల విజ్ఞప్తి**

హైదరాబాద్, మే 21 (తెలుగుప్రభ) : హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో బుధవారం నిర్మాతలు సమావేశం నిర్వహించారు. ఇందులో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల డిమాండ్లపై ప్రధానంగా చర్చించారు. థియేటర్ల బంద్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని నిర్మాతలు కోరారు. నేడు జరిగే సమావేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మరోసారి భేటీ కానున్నారు. నేడు జరగబోయే సమావేశంలో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని సినీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని రోజుల క్రితం తెలుగు రాష్ట్రాల్లోని సినీ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించారు. పర్సంటేజ్ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని తేల్చి చెప్పారు.

**SUNDROP BRANDS LIMITED**
(Formerly known as Agro Tech Foods Limited)
CIN: L15142TG1986PLC006957
Regd. Office : 31, Sarojini Devi Road, Secunderabad – 500 003, Telangana, India.
Tel : 91-40-6665 0240, Fax : 91-40-2780 0947
Web : www.sundropbrands.com

**విషయం : ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు (IEPF) ఈక్విటీ వాటాల బదిలీకి సంబంధించిన నోటీసు**

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సమయానుసారం సవరించినట్లుగా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రిఫండ్) రూల్స్, 2016 ('రూల్స్')తో చదువగల కంపెనీల చట్టం, 2013 ('ది చట్టం') యొక్క సెక్షన్ 124(6) యొక్క నియమాలను అనుసరించి వరుసగా ఏడు సంవత్సరాలు క్లైమ్‌చేయకుండా మిగిలియున్న **2017-18 ఆర్థిక సంవత్సరం కొరకు ప్రకటించబడిన తుది డివిడెండ్** 31 ఆగష్టు, 2025న లేదా అంతకన్నా ముందు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ ('IEPF') కు జమచేయ బడును. సంబంధిత వాటాలపై వరుసగా ఏడు సంవత్సరాలు వరకు చెల్లించబడని లేదా క్లైమ్ చేయబడని డివిడెండ్ IEPF యొక్క డిమ్యాట్ ఖాతాకు కంపెనీచే బదలాయించబడుతుంది.

కంపెనీ 16వ ఆగస్టు, 2025న లేదా అంతకన్నా ముందు క్లైమ్ చేయబడని డివిడెండ్‌ను నగదుగా మార్చుకొనుటకు వారిని అభ్యర్థిస్తూ వారి సంతకంతో ఒక లేఖను కెఫిన్ టెక్నాలజి లిమిటెడ్ ('కెఫిన్‌టెక్'), యూనిట్: సన్ డ్రాప్ బ్రాండ్స్ లిమిటెడ్ (ఇంతకుముందు ఆగ్రో టెక్ ఫుడ్స్ లిమిటెడ్‌గా పిలువబడేది), సెలినియం టవర్ బి, ప్లాట్ నెం.లు. 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500032, ఇ-మెయిల్: einward.ris@kfintech.com టెలిఫోన్: 91-40-6716 1606 వారికి పంపించడం ద్వారా పైన తెల్పిన సదరు రూల్స్ ప్రకారం IEPF నకు బదలాయించవీలు గల వాటాలు కలిగిన సంబంధిత వాటాదారులందరికి 16 మే, 2025న సమాచారాన్ని పంపినది. పైన తెలిపిన రూల్స్ ప్రకారం IEPF అథారిటీకి బదలాయించబడనున్న వాటాలు గల సంబంధిత వాటాదారుల యొక్క పూర్తి వివరాలు వెబ్ లింక్ https://www.sundropbrands.com/unclaimed-dividend-unclaimed-shares.aspx వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడినది.

దయచేసి దిగువ అంశాలు గమనించండి :

ఎ) ఒకవేళ మీరు భౌతిక రూపంలో వాటాలను కలిగియుంటే; డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్లు జారీచేయబడును మరియు IEPFకు బదిలీచేయబడును. మీ పేరున రిజిస్టర్ అయి నిర్వహించబడిన ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్లు, ఆటోమెటికల్లీ రద్దుచేయబడును.
బి) ఒకవేళ మీరు ఎలక్ట్రానిక్ రూపంలో వాటాలను కలిగియుంటే; IEPFకు బదిలీ చేయబడిన వాటాల కొరకు మీ డిమ్యాట్ ఖాతాకు డెబిట్ చేయబడును.

16 ఆగష్టు, 2025న లేదా ఆలోగా వారి క్లైమ్ చేయబడని / చెల్లించబడని డివిడెండ్ మొత్తాలను క్లైమ్ చేసుకొనవలసిందిగా సంబంధిత వాటాదారులను అభ్యర్థించడమైనది. 16 ఆగష్టు, 2025న లేదా అంతకన్నా ముందు చెల్లుబాటు అయ్యే క్లైమ్ స్వీకరించబడని యెడల ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా IEPF అథారిటీకి ఈక్విటీ వాటాల బదలాయింపునకు కంపెనీ చర్యలు తీసుకుంటుంది. ఒకసారి కంపెనీ ద్వారా IEPFకు వాటాలు బదిలీ అయితే నిర్దేశిత ఫారం IEPF-5 ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయుట ద్వారా మరియు కంపెనీ యొక్క నోడల్ అధికారికి IEPF-5 ఫారంతో పాటు తెలిపిన అవసరమైన డాక్యుమెంట్లతో పాటు కంపెనీ యొక్కనమోదు కాబడిన నమూనా సంతకాల ప్రకారం సంతకం చేయబడిన దాని యొక్క భౌతిక ప్రతిని పంపించుట ద్వారా IEPF అథారిటీ నుండి మాత్రమే వాటాలు మరియు డివిడెండ్‌ను క్లైమ్ చేసుకొనవచ్చును. సదరు రూల్స్ ప్రకారం IEPFనకు బదలాయించబడిన వాటాలు/ క్లైమ్ చేయబడని డివిడెండ్‌కు సంబంధించి కంపెనీపై ఎటువంటి బాధ్యత ఉండదని దయచేసి గమనించవలెను.

పై విషయంలో ఏవేని విచారణల కొరకు వాటాదారులు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్‌లు శ్రీ శంకర్ రెడ్డి, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, యూనిట్: సన్ డ్రాప్ బ్రాండ్స్ లిమిటెడ్ (ఇంతకుముందు ఆగ్రో టెక్ ఫుడ్స్ లిమిటెడ్‌గా పిలువబడేది), సెలినియం టవర్ బి, ప్లాట్ నెం.లు. 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500032, ఇ-మెయిల్: einward.ris@kfintech.com, ఫోన్: 91-40-67161606 పై సంప్రదించవచ్చును.

సన్‌డ్రాప్ బ్రాండ్స్ లిమిటెడ్
(గతంలో ఆగ్రోటెక్ ఫుడ్స్ లిమిటెడ్ అని పిలువబడేది)
సం/-
జ్యోతి చావ్లా
కంపెనీ సెక్రటరీ & సమన్వయ అధికారి
స్థలం : సికింద్రాబాద్
తేది : 21 మే, 2025